08ATP09_08ATP09.qxd 11-06-2025 AM 12:14 Page 1



## వేరుశనగ విత్తన కాయల పంపిణీ



అమరాపురంలో పంపిణీ దృశ్యం

**అమరాపురం జూన్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం లోని రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో మంగళవారం వేరుశనగ విత్తన కాయల పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామారావు ,టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, చెన్నప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, బిజెపి నాయకులు హనుమంతప్ప, రాజు రైతు సేవా కేంద్రం అధికారులు అమర్నాథ్ రెడ్డి, మోహన్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వి అగ్రహారం రైతు సేవా కేంద్రం నందు నియోజకవర్గ టిఎన్ఎస్ ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్ , స్థానిక సర్పంచ్ ధనంజయ ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనా కాయల పంపిణీ జరిగింది. ఆలదపల్లి రైతు సేవ కేంద్రం నందు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి మాజీ సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప కన్వీనర్ ఎంజారప్ప, రామకృష్ణప్ప జగన్నాథ్ తదితరుల సమక్షంలో రైతులకు వేరుశనగ పంపిణీ జరిగింది. హేమావతి నందు నాయకులు కుమార్ స్వామి ,గొల్లమారనపల్లి రామచంద్రప్ప, జయకుమార్, తిప్పజ్జ ,ఓంకారస్వామి, కృష్ణమూర్తి, దయానంద్ తదితరుల సమక్షంలో విత్తనాలు పంపిణీ జరిగింది. కే.శివరం నందు కన్వీనర్ చిక్కన్న, మాజీ ఎంపీపీ సంతోష్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఈరన్న, డీలర్ రమేష్, గోవిందప్ప, టీచర్ గోవిందప్ప, పేలు బండ రామన్న, చెరువు సంఘం గుజ్జారప్ప, నరేష్ ,జనసేన శివకుమార్, వీరేష్, మంజు, గిరీష్, వీరముద్దప్ప తదితరుల సమక్షంలో విత్తన కాయలు పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో వేరుశనగ విత్తన కాయల పంపిణీ ప్రారంభించినట్లు వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు





కేక్ కట్ చేసి అందరికీ పంచి పెడుతున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ జూన్ 10 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి నాయకులు కార్యకర్తలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు నరసింహారాజు,సుభద్ర నాగేంద్ర .సుజాత రమేష్ . ఉమాశంకర్, బలరాం, హనుమంతు,శ్రీనివాసులు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్. తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు,మండల కన్వీనర్లు నాయకులు నందమూరి అభిమానుల సంఘం నాయకులు బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కిషోరి వికాసం కార్యక్రమం ముగింపు



మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. వాణి.

**కనగానపల్లి జూన్ 10 ప్రభాతవార్త**

మండలంలోని తగరకుంట గ్రామంలో అంగన్వాడి స్కూల్ నందు మంగళవారం కిశోరి వికాసం ముగింపు కార్యక్రమం తగరకుంట క్లస్టర్ అంగన్వాడి సూపర్వైజర్ కే.వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.వాణి మాట్లాడుతూ 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కిషోరి బాలికలకు కిషోరి వికాసం కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. అలాగే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్య వివాహాలను నివారణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలలో 12 అంశాల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె. కవిత, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు



కిశోర వికాసం పై ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**బత్తలపల్లి, జూన్ 10, ప్రభాతవార్త**

చిన్నతనంలోనే బాలికలకు వివాహాలు జరిపించి వారి ఆరోగ్య, మానసిక సమస్యలు తీసుకురావద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవమని పేర్కొన్నారు. మంగళవారం కిసోర వికాసం ముగింపు కార్యక్రమం బత్తలపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దేవమణి మాట్లాడుతూ మే 2 నుంచి జూన్ 10 వరకు ఈ కిషోర్ వికాసం సమ్మర్ ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల బాలబాలికలకు ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం ఈ కిషోర్ వికాసం సమ్మర్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా మంగళవారం కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపైన్ లో భాగంగా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, తల్లిదండ్రులకు ప్రస్తుతం చిన్నారులపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు. పిల్లలకు సంబంధించిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. అనంతరం పిల్లలు, పెద్దలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఆనంద్, ఏఎన్ఎం, వివో లీడర్స్, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి డాక్టర్ పావని

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని సిబ్బందితో కలిసి గర్భిణీ మహిళలకు ఆరోగ్య, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ రక్తంలో హిమగ్లోబిన్ 12శాతం తగ్గకుండా చూసుకోవాలని అందుకోసం మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితమని కాన్పు సమయానికి ప్రభుత్వాసుపత్రికి రావాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ మాట్లాడుతూ కిల్కారి మొబైల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయోడిన్ ఉప్పును వినియోగించాలని అప్పుడే మంచి మేధస్సు కల్గిన పిల్లలు పుడతారని లేకుంటే బుద్ధి మాంద్యత, వినికిడి లోపంతో పుట్టే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ ఆఫీసర్ పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తూన్న అభిమానులు

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

ప్రముఖ సినీ హీరో, హిందూపుర ం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు మంగళవారం ఉరవకొండ పట్టణ నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఉరవకొండలో ఘనంగా జరిగాయి. స్థానిక బాలాజీ థియేటర్ ఆవరణంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకొంటూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ సందేశాత్మక చిత్రాల్లో నటించడంతోపాటు ప్రజాప్రతినిధిగా సమాజానికి మరింత సేవ చేయాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు నిమ్మల ప్రసాద్, పెద్దకోట్ల వన్నూరుస్వామి, సాకే క్రిష్ణ, బండి మధు. ఉప్పర నరసింహులు, చంగల నాగరాజు, జమీల్, ఈడిగ విశ్వనాథ్, చిట్టా రఘు, జ్యోగి మహేష్, జోగి అనీల్, వడ్డే శివ, రుద్ర, వడ్డే నాగేంద్ర, నరసింహులు, గెన్నె లక్ష్మినారాయణ, దాసు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక శక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త**



సిఐకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ఓ దినపత్రిక పట్ల అధికార తెలుగుదేశం పార్టీ ప్రమేయంతో అరాచక శక్తులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నాయని గుత్తి మండల జర్నలిస్టు యూనియన్ మంగళవారం అర్బన్ సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఓ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలకు యాజమాన్యంకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించినప్పటికీ దాడులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోవిందరాజులు, సుబాన్, విశ్వనాథరావు, మస్తాన్, నరేష్, హరి, ఖాదర్, బాష, రఫి, రమేష్, రామకృష్ణ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు



కమిషనర్‌కు నోటీసు అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త**

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెకు దిగుతామని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు సమ్మె నోటీసు అందచేశారు. ప్రతి కార్మికునికి 21 వేల రూపాయల జీతం ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లేష్, కార్యదర్శి నిర్మల, మహేష్, రాజా, రవిశంకర్, మురళి, నరసింహులు, నక్క శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి రెవిన్యూ శాఖలో బదిలీలు

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త**

గుత్తి మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం పలువురు ఉద్యోగులను బదిలీ చేశారు. డిప్యూటి తహశీల్దార్ లలితను అనంతపురం హెచ్‌ఎల్‌సికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో విడపనకల్లు మండలం డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరను నియమించారు. బ్రహ్మసముద్రం చెక్‌పోస్ట్ ఇన్‌చార్జ్ సూర్యనారాయణను గుత్తి, పెద్దవడుగూరు మండలాల సిఎస్‌డిటిగా బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్‌ను అనంతపురం ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో అనంతపురం ఆర్డీఓ కార్యాలయం నుండి హనుమాన్‌ప్రసాదును గుత్తికి బదిలీ చేశారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనాయక్‌ను బదిలీ చేశారు. త్వరలో వారు రిలీవ్ కానున్నారు.

## చీనీకాయల దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు

**బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త**

తన తోటలోని చీనీకాయలను గుర్తు తెలియని వ్యక్తులు కోసుకెళ్లారని బాధిత రైతు మంగళవారం బత్తలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత రైతు ఎరికల గోపాల్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మనకొట్టాల గ్రామానికి చెందిన ఎరికల గోపాలుకు డి.చెర్లోపల్లి సమీపంలోని ఉన్న ఏడు ఎకరాల్లో చీనీ పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. పక్వానికి వచ్చిన కాయలను రెండు రోజుల తరువాత కోయాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే సోమవారం సాయంత్రం పొలంలోకి వెళ్లగా సుమారుగా 150 చెట్లలోని ఆరు టన్నుల చీనీకాయలను కోసుకున్నట్లు గుర్తించామన్నారు. చీనీకాయలను కోసుకొని పోయి ఆర్థికంగా నష్ట పరిచారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బత్తలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

## నిబంధనలు పాటించని విద్యాసంస్థలును సీజ్ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు హనుమంత రాయుడు**



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు

**కళ్యాణదుర్గం రూరల్ జూన్ 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తూ అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న, విద్యను మాఫియా దోపిడీ చేస్తున్న,శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు కళ్యాణదుర్గం జయనగర్ లోనీ సిపిఐ కార్యాలయంలో మంగళవారం రోజున ఏఐఎస్ ఎఫ్ నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థలుకు అనుమతి లేకపోయినా తల్లితండ్రులకు టెక్నో, సి బ్యాచ్, ఐపీఎల్ ,ఎంపి ఎల్ సీబీఎస్ఈ అని మాయ మాటలు చెబుతూ తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటూ కర్నూల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా విద్యార్థులలో భేదాలు వచ్చే విధంగా రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క ఫీజు ఏర్పాటు చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్ ఉపాధ్యక్షులు మురళి పండు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అఖిల్ రఘు కార్యదర్శులు మోహన్ జగదీష్ రమేష్ మనీ గోపి నాయకులు మను యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభము

**కళ్యాణ్ దుర్గం టౌన్ 10 జూన్ ప్రభాతవార్త**

2025- 26 సంవత్సరంనకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఈ విద్యా సంవత్సరం నుండి ఉన్నత విద్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశానుసారం రెండు సబ్జెక్టుల మేజర్ పద్ధతిని కొనసాగించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలత గారు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్ల కొరకు రిజిస్ట్రేషన్ లను కళాశాల లోనే ఉచితంగా చేసుకోగలరని తెలియచేశారు. కార్యక్రమము లో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ శైలజ రాణి, డాక్టర్ జోత్స్న, డాక్టర్ సూర్య నాగిరెడ్డి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ రవి శంకర్, సుధాకర్, రాధాకృష్ణ, డాక్టర్ శశి కిరణ్ , సౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఔదార్యం



పాఠశాల ప్రాంగణంలో బండలు పరిపిస్తున్న దృశ్యం

**వజ్రకరూరు జూన్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978 79 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు రెండున్నర లక్షల వ్యయంతో పాఠశాల ప్రాంగణంలో బండలను పరిచి సిసి ప్లాట్ ఫారంను ఏర్పాటు చేస్తున్నట్లు గంజికుంట సర్పంచ్ జయేంద్ర రెడ్డి తెలిపారు. చదివిన పాఠశాలకు ఏదైనా సేవ చేయాలని ఉద్దేశంతో భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడేలా పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయనతెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకొని పుట్టిన ఊరు, చదివిన బడికి రుణం తీర్చుకోవాలని ఆయన సూచించారు.

## కూలీలకు పెండింగ్‌లోవున్న వేతన బిల్లులు వెంటనే చెల్లించండి

**- డ్వామా పీడీను కోరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓబులేసు**



డ్వామా పీడీ సలీమ్‌బాషాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రావతి ఓబులేసు

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

కూలీలకు పెండింగ్‌లోవున్న వేతన బిల్లులు వెంటనే చెల్లించాలని డ్వామా పీడీ సలీమ్‌బాషాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రావతి ఓబులేసు కోరారు. పీడీ ఉపాధి సిబ్బందితో సమీక్ష నిమిత్తం మంగళవారం ఉరవకొండకు రాగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన్ను కలిసి కూలీల సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని ప్రకటనలు ఇస్తోందని అయితే ఇప్పటివరకు కూలీల బ్యాంకు ఖాతాల్లో మాత్రం చేసిన పనికి సంబంధించిన బిల్లులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఉపాధి పని చేస్తానని వారాలు, నెలల తరబడి చేసిన పనికి బిల్లులు పెండింగ్‌లో పెడితే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. దీంతో స్పందించిన పీడీ సలీమ్‌బాషా మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన బడ్జెట్‌ను చూసి బిల్లులు క్లియర్ చేస్తామని భరోసా ఇచ్చారు.

## 7 రోజుల్లో సరైన ఆధారాలు చూపకుంటే చట్టపరంగా చర్యలు

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎల్పీ నంబర్ 77/96లోని మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన పబ్లిక్ పర్పస్ స్థలంలో పనులు చేస్తున్న వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు 7 రోజులలోపు స్థలం తమదే అని తెలియజేసే డాక్యుమెంటు పత్రాలు ఉంటే పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని లేనిపక్షంలో పంచాయతీరాజ్ చట్టం 1994 మేరకు తగిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. పట్టణ శివారు రాములమ్మ గుడి సమీపంలో పంచాయతీకు చెందిన 36 సెంట్ల విలువైన పబ్లిక్ పర్పస్ స్థలంను ఆక్రమించుకోవడానికి కొందరు ప్రైవేటు వ్యక్తులు యత్నిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు అందిన క్రమంలో ఆయన స్పందించారు. పట్టణానికి చెందిన పబ్లిక్ పర్పస్ స్థలంలో భూమి చదును చేయించిన నిరంజన్‌శెట్టి, గోపాల్ అనే వ్యక్తులకు ఈ మేరకు మంగళవారం నోటీసులు జారీ చేయడం జరిగిందని కార్యదర్శి ఒక ప్రకటనలో వివరించారు.

## వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ బదిలీ

**కనేకల్లు, జూన్ 10,ప్రభాతవార్త**

కనేకల్ మండలం వ్యవసాయ అధికారిగా ఆరు సంవత్సరాల పాటు పని చేసిన శ్రావణ్ కుమార్ కళ్యాణ దుర్గం కు బదిలీ అయ్యారు. కనేకల్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ సీడ్స్ డీలర్ సంఘం. ఆధ్వర్యంలో సన్మానం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ సంఘం అధ్యక్షులు చాంద్ భాషా గౌరవ అధ్యక్షులు మహేష్ గుప్తా శివగంగ శరత్. తుకారం చంద్రశేఖర్ రెడ్డి అంబాపురం సురేంద్ర రెడ్డి అశోక్ అరుణాచలం డిపి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి భక్తులచే గర్భవతులకు అన్నదానం

**-సత్యసాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆసుపత్రిలో నారాయణ సేవ**



ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 10 ప్రభాతవార్త**

సర్వేజనా సుఖినోభవంతు అంటూ మానవసేవే మాధవసేవ అనే విధంగా శ్రీసత్యసాయి భజన మండలి సభ్యులు ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం సత్యసాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహార భోజనాన్ని పంపిణీ చేసి తమ భక్తి భావాన్ని, సేవాబావాన్ని చాటుకున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల పట్టణ మేజర్ పంచాయతీ ఉపసర్పంచు, సత్యసాయి భజన మండలి సభ్యులు సుబ్బరాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆసుపత్రిలో సత్యసాయి చిత్రపటం ముందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, సీనియర్ మహిళా నాయకురాలు ముంతాజమ్మ, యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు ఉష, తేజస్విని, వినోద్, ముఖ్యఅతిథుల చేతుల మీదుగా దాదాపు 100 మందికి పౌష్టికాహార భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నమయ్యశెట్టి, నాగభూషణం, విజయమ్మ, బిజెపి నాయకులు శంకర, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



ప్రధానోపాధ్యా యుడిని సన్మానిస్తున్న దృశ్యం

**అమరాపురం జూన్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలో ఆలదపల్లి గ్రామంలో కర్నూలు జిల్లాలో పదోన్నతి పై ప్రధానోపాధ్యాయుడిగా రిటైర్డ్ అయిన కృష్ణమూర్తికి గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. స్వగ్రామమైన ఆలదపల్లిలో మాజీ సర్పంచ్ పాండురంగప్ప ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ చంద్రప్ప, టిడిపి కన్వీనర్ యంజారప్ప లు పాల్గొని సన్మానం చేశారు, స్వగ్రామంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తికి గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. మీ శేష జీవితంలో గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామ ప్రజలు కోరారు.శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు, జగన్నాథ్, కుమార్ ,రామకృష్ణ, తిప్పేస్వామి, ముత్తరాజు, డీలర్ దేవరాజు, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ పిలుస్తోంది చేరండి



అవగాహన కల్పిస్తున్న చిన్నారుల దృశ్యం

**అగళి, జూన్ 10 ప్రభాతవార్త**

అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను చేర్పించాలని ప్రభుత్వం ప్రత్యేకంగా అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా దాసేగౌడనపల్లి గ్రామంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీలతోపాటు డిఆర్‌డిఏ అధికారి, టీచర్‌తోపాటు చిన్నారులు ప్లకార్డులు పట్టుకుని అంగన్‌వాడీ పిలుస్తోంది రా అనే కార్యక్రమం చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్ ఎన్నిక



మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

**బెలుగుప్ప, జూన్ 10 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమిటీ చైర్మన్‌గా ఎంపిపి పెద్దన్న, కన్వీనర్‌గా డాక్టర్ కార్తిక్‌రెడ్డి, కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కమిటీ చైర్మన్‌ను ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందుకు సంబంధించిన జనరల్ ఫండ్స్ నుంచి పరుపులు, కుర్చీలు, టేబుల్స్ తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా 9, 10 తేదీలలో గర్భవతులకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భవతులకు రక్త పరీక్షలు, బిపి లాంటి పరీక్షలు చేయించి వారికి సూచనలు, సలహాలు ఇస్తూ మందుబిల్లలను పంపిణీ చేశారు. హై రిస్క్ ఉన్న గర్భవతులను వెంటనే ఆసుపత్రికి రెఫర్ చేశారు. అనంతరం ఎంపిపి పెద్దన్నను, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తిప్పయ్యను పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అనిల్‌కుమార్, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, సూపర్‌వైజర్ వెంకటరమణ, వసంత, ఎంపిహెచ్ఈఓ విజయ్‌కుమార్, సరోజా, ఎంపిటిసి గోపాల్, ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయాలపై దాడి సరికాదు

**గుంతకల్లు, జూన్ 10 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి దినపత్రిక కార్యాలయాలపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం సరికాదని సిపిఐ ఎంఎల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ అన్నారు. మంగళవారం ఆయన దాడిని ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. సాక్షి ఛానల్ చర్చా వేదికలో పాత్రికేయుడు కృష్ణంరాజు రాజధాని అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సాక్షి మీడియాపై రుద్దడం సమంజసం కాదన్నారు. మీడియాపై దుష్ప్రచారాలు చేస్తూ, కార్యాలయాలపై దాడులు చేయడం పత్రికాస్వేచ్ఛను హరించడమేనన్నారు. అభ్యంతరకర వ్యాఖ్యలు వున్నప్పుడు చట్ట ప్రకారం ముందుకెళ్లాలి కానీ ప్రభుత్వమే దగ్గర వుండి దాడులను ప్రోత్సహించడం మంచి సంప్రదాయం కాదన్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మంచి పాలన అందించాలని ఆయన కోరారు.

06ATP09_06ATP09.qxd 11-06-2025 AM 12:09 Page 1



## రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**బ్రహ్మసముద్రం జూన్ 10 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలపరిధిలోని పాలవెంకటాపురం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తనాలు టీడీపీ మండల నాయకులు పాలబండ్ల సురేంద్ర ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. సురేంద్ర మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎం జనార్ధన్, రాయల తిమ్మన్న, బీజేపీ నాయకులు ఆంజనేయులు, ఆయకట్టు ఉప సర్పంచ్ నరసయ్య గౌడ్, పాలబండ్ల లోకేష్, ప్రకాష్ చారి, మాజీ ఎంపీటీసీ హనుమంతు, అమర ధనుంజయ, జీ శివన్న, శివ యాదవ్, బీజేపీ నాయకులు ఆంజనేయులు, రేషన్ డీలర్ పొన్నం నవీన్, అమర లింగారెడ్డి, మామదురు బడప్ప, వై రామన్న, ఈరన్న, ఉమాపతి, నరసింహ రెడ్డి, సన్నలింగప్ప , విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పి.అల్తాఫ్ బాబ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తికి యోగా అవసరం

**కళ్యాణ్ దుర్గం టౌన్ జూన్ 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ డీగ్రీ కళాశాల కళ్యాణదుర్గం లో యోగంధ్రా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కళాశాల అభివృద్ధి మండలి ఆదేశాల మేరకు నేడు అనగా 10 వ తేదీన శీజుబిలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఫిజికల్ ఎద్యుకేషన్ మరియు విళీళీ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం అధ్యాపకులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గారు డా. హర్షలత గారు మాట్లాడుతూ యోగ నవీన జీవన విధానంలో ప్రతి ఒక్కరికి చాలా ముఖ్య భూమిక పోషిస్తుంది మరియు యోగాను రోజు సాధన చేసినట్లయితే ప్రతి కుటుంబము ఆరోగ్యంగా ఉంటుందని కావున అధ్యాపకులమైన మనము ప్రతి విద్యార్థి కుటుంబానికి యోగా ఆవశ్యకతను యోగ చేయడం వలన కలిగే మానసిక వికాసం అంశాలను తెలియజేయాలని అధ్యాపకులకు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ ఎద్యుకేషన్ మరియు విళీళీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జయరామప్ప, విళీళీ అధికారులు డా కొనంకి శ్రీధర్, డా. రీ రవి శంకర్ అధ్యాపకులు డా. గి. షైలజరాణి, డా. జ్యోష్ణ, డా..సూర్యనాగిరెడ్డి డా. చాముండేశ్వరమ్మా, డా. శి.శశికిరణ్, షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల సౌకర్యాలపై అవగాహన

**కంబదూరు, జూన్ 10, ప్రభాతవార్త**



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సంక్షేమ శాఖ అధికారి నాగరాజు

కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం ,కుర్లపల్లి గ్రామాల్లో మంగళవారం కళాశాల, సంక్షేమ వసతి గృహల సంక్షేమ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలను పొందవచ్చుని తెలియజేశారు. ప్రధానంగా గ్రామాల పురవీధుల గుండా ఆయన పర్యటిస్తూ మైక్ సహాయంతో వినూత్న రీతిలో వసతి గృహాల ప్రాధాన్యత గూర్చి వివారించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికలు భవిష్యత్తు కిశోరి వికాసంతోనే సాధ్యం




కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

**కంబదూరు, జూన్ 10, ప్రభాతవార్త**

బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తు కిశోరి వికాసం కార్యక్రమం తోనే సాధ్యమవుతుందని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు . కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం 1 పరిధిలో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వేసవి శిక్షణ కిశోరి వికాసం కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్, సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం పునాది లాంటిదన్నారు. ముఖ్యంగా బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులు, బాల్య వివాహాల నివారణ గూర్చి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సచివాలయంలో కిశోర బాలికల అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ పై శిక్షణ ఇస్తూ వేసవికాలంలో ప్రతి అంగన్వాడీ సెంటర్లలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మావతమ్మ, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఎంపీడీవో సూర్య నారాయణ, అంగన్వాడి సూపర్వైజర్లు రాధమ్మ, పద్మజ, సుశీల, లక్ష్మీదేవి ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది, బాలికలు మహిళలు పాల్గొన్నారు.

## సేవల స్ఫూర్తి ప్రధాత బాలకృష్ణ



రక్తదానంలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**చిలమత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త**

పీడిత తాడిత ప్రజల శ్రేయస్సు, సంరక్షణ, ఆరోగ్యం విషయాల్లో హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సేవల స్ఫూర్తి ప్రధాత అని నూతనంగా ఎన్నికైన టిడిపి మండలాధ్యక్షుడు ఎగువింటి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం బాలయ్య జన్మదిన వేడుకలను మండలాధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ రోడ్డులోని ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలయ్య చేస్తున్న సేవలపై ప్రస్తావించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని పలువురు తెలుగు తమ్ముళ్ళు రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలుస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, రజిని, అంజినప్ప, అశ్వర్థప్ప, క్రిష్ణమూర్తి, ముద్దన్న, సోము, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరులో వేరుశనగ విత్తనాల పంపిణీ

**చిలమత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త**

ఖరీఫ్-2025 పంట సీజన్ను దృష్టిలో వుంచుకొని రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీని మంగళవారం ప్రారంభించారు. ఇప్పటివరకు మండలంలో 909 మంది రైతులు విత్తనాల కోసం నమోదు చేసుకున్నారు. 727.5 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అవసరమున్న ఇతర రైతులు కూడా సంబంధిత రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని రాయితీ విత్తనాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి బి.వంశీకృష్ణ తెలిపారు.

## ఉపాధి హామీతో అన్నదాతల అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి హామీ ఏపీవో

**డి. హిరేహాళ్, జూన్ 10, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రైతుల అభివృద్ధికి చేయూతనందించి అన్నదాతల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కృషి చేద్దామని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దాస్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సాంకేతిక సిబ్బంది, క్షేత్ర సహాయకులతో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక సిబ్బంది, క్షేత్ర సహాయకులు ఉపాధి హామీ పథకం నిధులతో జిల్లా వారీగా మండలాలకు కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేసి మన మండలాన్ని మొదటి స్థానంలో నిలుపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన సిబ్బందికి తెలిపారు. అందులో భాగంగా రైతుల పొలాల్లో ఇంకుడు గుంతలు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతుల పొలాల్లో పండ్ల మొక్కల పెంపకం కు అన్నదాతలను చైతన్యపరిచి మండలంను హార్టికల్ హబ్ గా జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేద్దామన్నారు. అదేవిధంగా జలదీపిలో భాగంగా వర్షాలు కురువకముందు, వర్షాలు కురిసిన తర్వాత అన్నదాతల బోరు బావుల్లో భూగర్భ జలాల నీటి పరిమాణం ఎంతుందో గుర్తించాలన్నారు. యోగాంధ్ర పై గ్రామాల్లో రిజిస్ట్రేషన్ చేసి యోగా ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలపై చైతన్యపరిచి యోగా ద్వారా మన మండలాన్ని ఆరోగ్యవంతమైన మండలంగా తీర్చిదిద్ది రాష్ట్రాన్ని సైతం ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ గా తయారు చేసేందుకు తమ వంతు కృషి చేద్దామని ఆయన సిబ్బందికి తెలిపారు. ఈ సమావేశంలో సాంకేతిక సిబ్బంది దేవమ్మ, సోమన గౌడు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం తనిఖీ




చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంను పరిశీలిస్తున్న డీపీవో

**అనంతపురం రూరల్ జూన్ 10 ప్రభాతవార్త**

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం లో వర్మీ కంపోస్టో ఎరువును తయారుచేసి గ్రామంలో కావలసిన రైతులకు అందజేయడం జరుగుతుందని డిపిఓ నాగరాజు నాయుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ లోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని వారు గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తో కలిసి సందర్శించి వాటిలోని వానపాముల నుంచి తయారైన ఎరువును పరిశీలించి, గ్రామంలోని పలు వీధుల్లో కార్మికులు ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో నాగరాజు నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి వాటిని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి వాటి నుంచి ఎరువును తయారుచేయడం జరిగిందని తయారుచేసిన ఎరువును గ్రామంలో కావలసిన రైతులకు అందజేశామన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఐవిఆర్ఎస్ సర్వే వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాందు భాషకి సన్మానం

**కనేకల్లు, జూన్ 10, ప్రభాతవార్త**

కనేకల్ మండలం ఫర్టిలైజర్స్ షాప్స్ సంఘం తరఫున రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎన్నికైన చాంద్ భాషా కు సన్మానించారు. ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉంటూ మరియు లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా కొనసాగుతూ అలాగే తెలుగుదేశం పార్టీ క్లా స్టర్ ఇంచార్జిగా ఉంటూ అంచల అంచెలుగా ఎదుగుతూ తనకంటూ ఒక స్థానం ఏర్పరుచుకున్నాడు ప్రజల్లో చాంద్ భాషా. ప్రతి ఒక్కరికి సాయ సహకారాలు అందిస్తూ నేనుంటా అంటూ ముందుకు వస్తున్నా మానవతా మూర్తి చాంద్ బాషా అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రవణ్ కుమార్ . గౌరవ అధ్యక్షులు మహేష్ గుప్తా తుకారం శరత్ చంద్రశేఖర్ రెడ్డి అశోక్ అరుణాచలం ఖాయం నవీన్ రెడ్డి శంకర్ తదితరులు అందరు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకారపాల నియంత్రణకు సీసీ కెమెరాలు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి

**డి.హిరేహాళ్, జూన్ 10, ప్రభాతవార్త**

అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రించేందుకు మదేనహళ్లి గ్రామాల్లోని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి చెప్పారు. మంగళవారం రాత్రి డి. హిరేహాల్ మండల పరిధిలోని హోసగుడం గ్రామంలో ఎస్సై తమ సిబ్బంది, గ్రామస్తుల తో కలిసి గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని గ్రామ సభ నిర్వహించి పలు అంశాలపై వివరించారు. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విధిగా హెల్మెట్ ధరించాలని సూచనలు చేశారు. వాహనాల చోధకులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని త్రిబుల్ రైడింగ్ ప్రమాదమని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. బాల్యవివాహాలు చేయరాదని గ్రామంలో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ సైబర్ క్రైమ్ నేరాలు గురించి అవగాహన కల్పించినట్లు ఎస్ఐ చెప్పారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి




జెవివి నాయకులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని జెవివి నాయకులు పిలుపునిచ్చారు. సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీధర్గౌడ్, శివ, నాగరాజు, తిమ్మారెడ్డి, వెంకప్ప, చంద్రశేఖర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు సహకరించండి

**అత్యాచార ఘటనలో రాజకీయ ప్రమేయం లేదు : జిల్లా ఎస్పీ వి.రత్న**



జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి (కల్చరల్), జూన్ 10, ప్రభాతవార్త**

నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, మహిళలు చిన్నారులు బలహీన వర్గాలు ఆర్థిక , సైబర్ నేరాలు గంజాయి మొదలగు వాటిపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. చౌలూరు కేసులో జరిగిన నేరాన్ని ఎక్కువగా చూపుతూ రాజకీయ పరంగా సంబంధం ఉన్నట్లు రాయడంను ఖండించారు. నేరాలు జరిగినప్పుడు గల కారణాలను విశ్లేషిస్తూ తగిన సమాచారాన్ని ఇస్తూ ప్రజల్లో తగిన విధంగా అవగాహన కల్పించే దిశగా రాయాలని , అంతేగాని అవాస్తవాలు ఆందోళన కలిగించే విషయంలో రాజకీయాలకు ఆపాదిస్తూ రాయడం సరైన పద్ధతి కాదన్నారు. జరిగిన సంఘటనల్లో సరైన ఆధారాలు లేకుండా రాస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు తెలియజేశారు. అలాగే రామగిరి ప్రాంతంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం సంఘటనలో సాంకేతిక శాస్త్రీయ ఆధారాలు అనుగుణంగా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టడం జరిగిందని , ఎటువంటి రాజకీయ పార్టీల ప్రమేయం లేదన్నారు. మైనర్ బాలికపై గత రెండు సంవత్సరాలు నుండి నేరం జరుగుతుందని దీనిని పార్టీలకు ప్రభుత్వానికి ఆపాదించడం సరైన పద్ధతి కాదన్నారు.

## మహిళా లోకాన్ని కించపరిచి ఇంకా సమర్థించుకుంటున్నారా

**- రాప్తాడు నియోజకవర్గ మహిళలు నిరసన కార్యక్రమం.**




కొమ్మినేని, కృష్ణంరాజు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 10 ప్రభాతవార్త**

అమరావతి వేశ్యల రాజధాని అంటూ నీచమైన వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఇంకా దానినిసమర్థించుకుంటున్నారంటూ సజ్జల రామకృష్ణారెడ్డి పై రాప్తాడు నియోజకవర్గ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని మహిళల శీల హననం గురించి సాక్షి మీడియాలో చర్చ జరపడమే కాకుండా ఆ చర్చను సమర్థించుకుంటున్న తీరుకు నిరసనగా అనంతపురం రూరల్ పరిధిలో తెలుగుదేశం మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ ఛానల్ను, ఆ పత్రికను తక్షణమే మూసివేయాలంటూ కళ్యాణదుర్గం రోడ్డులోని నరిగమ్మ దేవస్థానం నుంచి మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగు మహిళలు, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు యువత, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాజా హోటల్ వరకు ఈ నిరసన ప్రదర్శన సాగింది. రోడ్డుపై సాక్షి ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాప్తాడు తెలుగు మహిళలు మాట్లాడుతూ అమరావతి రాజధాని పట్ల, రాజధాని ప్రాంతంలో ఉన్న మహిళల పట్ల దుర్భాషలాడటమే కాకుండా ఇంకా దాని గురించి సమర్థించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఛానల్ లో ఇంతనీచంగా మాట్లాడుతుంటే దాని యజమానులైన భారతీ రెడ్డి, జగన్ రెడ్డిలు ఇప్పటి వరకు ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్ట్ చేశారని విశ్లేషకుడంటూ చెప్పుకునే కృష్ణంరాజును వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాల న్నారు. వారు చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్ని అవమాన పరచడమేనన్నారు. ఇలా మాట్లాడటమే కాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి రాక్షసులంటూ మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. అమరావతి ప్రాంతంపై జగన్ రెడ్డి మొదటి నుంచి విషం చిమ్ముతున్నారు.. అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేయించారన్నారు. దీనిపై భారతీ, జగన్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే సాక్షి మీడియాను పూర్తిగా బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళా నాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు ఆర్థిక సాయం



మహిళకు ఆర్థిక సాయం అందచేస్తున్న మంజుల వెంకటేష్

**గుంతకల్లు, జూన్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని రోటరీ స్కూల్ వద్ద నివాసముంటున్న ఓ మహిళకు ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గత పది రోజుల క్రితం తల్లి మృతి చెందడంతో మహిళ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మంజుల వెంకటేష్ మంగళవారం ఆమెకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మంజుల వెంకటేష్కు కృతజ్ఞతలు తెలిపారు.

## డయాలసిస్ సెంటర్కు జనరేటర్ ఏర్పాటు చేయాలి

**- ప్రభుత్వాసుపత్రి ముందు సిపిఎం నాయకులు ధర్నా**



ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

**గుంతకల్లు, జూన్ 10 ప్రభాతవార్త**

ప్రభుత్వాసుపత్రిలో వున్న డయాలసిస్ సెంటర్కు ప్రత్యేక జనరేటర్ను ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి రెండేళ్లు గడిచినా జనరేటర్ ఏర్పాటు చేయలేదన్నారు. విద్యుత్ అంతరాయంతో డయాలసిస్ రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆందోళనలు, వినతిపత్రాలు ఇచ్చినప్పుడు మాత్రమే ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే తప్పా అనంతరం పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఆసుపత్రిలో షిఫ్టులతో పాటు, టెక్నీషియన్లను కూడా పెంచాలని కోరారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు, రంగమ్మ, కమిటీ సభ్యులు జ్యోతి, లక్ష్మీబాయి, జయమ్మ, సుగుణ, బాష, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**బ్రహ్మసముద్రం జూన్ 10 ప్రభాతవార్త**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూన్ 10 తేదీ నుండి 13వ తేదీ వరకు మొదటి విడత జూన్ 24 నుండి 27 వరకు రెండో విడత ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నందకిషోర్ తెలిపారు బయోమెట్రిక్ అప్డేట్ న్యూ ఆధార్ కార్డ్ ఆధార్ క్యాంప్ లో చేయడం జరుగుతుందని అన్నారు

## జిల్లాలో ఉపాధి బిల్లులు రూ.157 కోట్లు చెల్లించాల్సి ఉంది

**-రోజుకు 1.4 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలన్నదే లక్ష్యం**

**-గోకులాలతోపాటు గొర్రెలు, మేకల షెడ్లు, కోళ్ల ఫారంల నిర్మాణాలు**

**-విలేఖరులతో డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సలీమ్బాషా**



ఎన్.సలీమ్బాషా

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు జిల్లాలో 2024 డిసెంబర్ నుండి మెటీరియల్ బిల్లులు 97 కోట్ల రూపాయలు, ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి కూలీలకు వేతనాలు మరో 60 కోట్ల రూపాయల వరకు చెల్లించాల్సి ఉందని డీడబ్ల్యూఎంఏ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సలీమ్బాషా తెలిపారు. ఉపాధిహామీ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించడానికిగాను మంగళవారం ఉరవకొండకు వచ్చిన సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తనను కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడారు. పీడీ ఎన్.సలీమ్బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ బిల్లుల బకాయిలు విడుదల చేసిన క్రమంలో జిల్లాకు కేటాయించిన బడ్జెట్ను బట్టి వాటిని చెల్లించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. జిల్లాలో ప్రతిరోజూ 1.40 లక్షల మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా 88వేల మందికి పనులు కల్పిస్తున్నామన్నారు. కరువు మండలాల్లో 100 రోజులకు అదనంగా మరో 50 రోజులు పనులు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో కొత్తగా 2,650 క్యాటిల్ షెడ్స్ (గోకులాలు) నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఇందులో 2 పశువుల షెడ్డుకు 1.2 లక్షల రూపాయలు, 4 పశువుల షెడ్డుకు 1.8 లక్షల రూపాయలు, 6 పశువుల షెడ్డుకు 2.3 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని యూనిట్ కాస్ట్లో 10శాతం లబ్దిదారుని వాటా ఉంటుందన్నారు. గొర్రెలు, మేకలు షెడ్లు కూడా నిర్మిస్తున్నామని 50 గొర్రెల షెడ్కు 1.3 లక్షల రూపాయలు, 100 గొర్రెల షెడ్కు 2.3 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్గా నిర్ణయించగా 30శాతం లబ్దిదారుని వాటా ఉంటుందన్నారు. కోళ్ళ ఫారమ్లు 100 కోళ్ళకు ఒక లక్ష రూపాయలు, 250 కోళ్ళకు 1.8 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ నిర్ణయించగా 30శాతం లబ్దిదారుని వాటా ఉంటుందన్నారు. జిల్లాలో 9,000 ఫారమ్ పాండ్స్ నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 2,524 నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. ప్రతినెలా కనీసం 2,700 ఫారమ్ పాండ్లను నిర్మించాలని నిర్ణయించగా ఈనెలలో ఇప్పటివరకు 162 పూర్తి అయ్యాయన్నారు. జిల్లాలో కొత్తగా 34,635 హౌస్హోల్డ్ కంపోస్ట్ పిట్లు తవ్వాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఒక్కో పిట్కు 875 రూపాయలు ఖర్చు చేస్తున్నామని త్వరలోనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పీడీ ఎన్.సలీమ్బాషా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఉపాధిహామీ ఏపీవో బి.విమల పాల్గొన్నారు.

## వై.ఎస్.జగన్, ఆయన కుటుంబంపై అణుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**-ఉరవకొండలో విలేఖరులతో వైఎస్సార్సీపీ యువనేత వై.భీమరెడ్డి**

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న వై.భీమరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్రెడ్డి గురించి, ఆయన కుటుంబం గురించి ఎవరైనా అణుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వైఎస్సార్సీపీ యువనేత వై.భీమరెడ్డి అన్నారు. రాజకీయంగా కాకుండా వ్యక్తిగతంగా దూషణలకు దిగితే తాము కూడా తిరిగి అదే తరహాలో ప్రతిస్పందించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. సోమవారం ఒక టీవీ ఛానల్లో జరిగిన చర్చలో తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు సభ్యురాలు రేణుకా చౌదరి వై.ఎస్.జగన్మోహన్రెడ్డిపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము కూడా వ్యక్తిగత దూషణలకు దిగాల్సి వస్తుందన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఒక ముఖ్యమంత్రి, అదికూడా కోట్లాది మంది ప్రజల అభిమాన నాయకుడి వ్యక్తిగత జీవితంపై నిందారోపణలు చేయడం రేణుకాచౌదరి వయసుకు, ఆమె అనుభవానికి తగదన్నారు. ఎవరితోనో మెప్పు పొందడానికి ఇంతలా దిగజారి మాట్లాడాల్సిన అవసరం లేదని వై.భీమరెడ్డి విమర్శించారు. ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు మానుకోవాలని లేకుంటే తాము కూడా అదే రీతిలో స్పందించాల్సి వస్తుందని యువనేత వై.భీమరెడ్డి అన్నారు.

## ముగిసిన కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం

**- వివిధ అంశాలను వివరించిన సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి**




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువు ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. పోషకాహారం, రుతుస్రానం, వ్యక్తిగత శుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్య వివాహాలవల్ల దుష్ప్రభావాలు, బాలల హక్కుల రక్షణ, ఫోక్సో చట్టం, మంచి, చెడు స్పర్శపై అవగాహన కల్పించారు. రక్తహీనత ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నైపుణ్యాభివృద్ధి మార్గదర్శకాలు, ఆన్లైన్ భద్రత, సైబర్ నేరాలు, పొదుపు, ఆర్థిక నిర్వహణ, బాలికల్లో నాయకత్వం, సాధికారత, శారీరక వ్యాయామాలు, క్రీడలు, పాటల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఎల్లమ్మ, వెలుగు ఏపీఎంలు శివయ్య, కాలేనాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఉమారాణి, విజయకుమారి, రాజమ్మ, రబియా, తిరుపాల్బాయి, అంగన్వాడీ వర్కర్లు, కిషోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో విద్యుత్ కనెక్షన్ల తొలగింపులను అడ్డుకున్న వినియోగదారులు

**-200 యూనిట్ల వరకే ఉచితమని ఆపై వాడితే మొత్తం బిల్లు కట్టాల్సిందేనన్న ఏఈ**

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని అంబేద్కర్ నగర్లోని వివిధ గృహాలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించడానికి మంగళవారం విద్యుత్శాఖ అధికారులు ఉప క్రమించగా నియోగదారులు అడ్డుకున్నారు.

సంవత్సరాల కాలంగా బిల్లులు పెండింగ్లో ఉన్నాయంటూ విద్యుత్శాఖ ఏఈ గురుమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం అంబేద్కర్ నగర్లో పర్యటించి బిల్లులు పెండింగ్లోవున్న గృహాల విద్యుత్ కనెక్షన్లను తొలగించేందుకు యత్నించగా కొద్దిసేపు ఏఈ, వినియోగదారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు మాత్రమే ఉచిత విద్యుత్ ఇస్తోందని ఆపై ఒక్క యూనిట్ అధికంగా వినియోగించినా మొత్తం బిల్లులు కట్టాల్సిందేనని కొన్ని సంవత్సరాలుగా అనేకమంది పరిమితికి మించి విద్యుత్ వినియోగించి కూడా బిల్లులు చెల్లించలేదని దీంతోనే కనెక్షన్లు తొలగించాల్సి వస్తోందని ఏఈ గురుమూర్తి వినియోగదారులకు వివరించారు. ఒక్కో ఇంటికి వేలాది రూపాయలు బకాయిలు ఉన్నాయని రెండు మూడు రోజుల్లో చెల్లించకుంటే కనెక్షన్లు తొలగించక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

